COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : మార్చి 31, 2016
విజయవాడ

# ప్రజల నోట్లో మట్టి కొట్టి ప్రజాధనం పంచుకుంటున్న నేతలు

రాష్ట్రాన్ని విభజించి కట్టుగుడ్డలతో రోడ్డుమీదకు నెట్టేసారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగాలేదు. ప్రభుత్వానికి అండగా నిలవండి, జీత భత్యాలు అడగకండి అంటూ హితబోధ చేసే చంద్రబాబు మరోవైపు ఎమ్మెల్యేల జీతాలు భారీగా పెంచడాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. పెంచిన జీతాలను ఉపసంహరించుకోవాలని సిపియం డిమాండ్ చేస్తున్నది.

ఒకసారి నిస్వార్థంగా మీకు సేవ చేసుకునే భాగ్యం కలుగజేయండి అంటూ ఎన్నికలముందు ప్రజలకు దండాలు పెట్టిన ఈ ప్రజా ప్రతినిధులు తీసుకునే డబ్బు ప్రజలదే. ప్రజలు కట్టే పన్నులు అదీ పేద ప్రజల రక్తం పిండి, జనంతో మందు తాగించి, పెట్రోల్, డీజిల్లో కొట్టేసిన ప్రజల డబ్బే ఇదంతా. తమ తాత ముత్తాతలు సంపాదించిన డబ్బుల్లా ఖర్చు చేసుకుంటున్నారు. వీళ్ల దోపిడిని ప్రజలంతా ఖండించాలని సిపియం కోరుతోంది.

ఎమ్మెల్యేలంతా కోట్లకు కోట్లు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచారు. దాదాపు అందరూ ధనవంతులే. ప్రజాసేవే తమ ధ్యేయం అన్నారు. గెలిచిన తరువాత ప్రజా సేవ మరిచారు. పార్టీలు ఫిరాయిస్తున్నారు. ప్రజాధనం పంచుకుంటున్నారు.

అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే మంత్రులకు ఉన్న నెల ఇంటిఅద్దె రూ.50 వేలను రూ.1లక్ష రూ॥లకు పెంచుకున్నారు. ఎమ్మెల్యేల ప్రస్తుత జీతం రూ.95 వేలనుండి రూ.1.25 లక్షలకు పెంచారు. ప్రస్తుత ఇంటి అద్దె నెలకు రూ.25 వేలుగా వున్నదాన్ని రూ.50వేలకు పెంచారు. ఎమ్మెల్యే నెలాదాయం రూ.1.85 లక్షలు. ఇవిగాక బహుమతులు, ఇతర సౌకర్యాలు అదనం. ఎమ్మెల్యేలు కార్లు కొనుక్కునేందుకు ఇచ్చే రూ.10 లక్షలు అప్పును రూ.20లక్షలకు పెంచేశారు. పెన్షన్ 25 వేలు నుండి 50 వేలకు పెంచారు. త్రిపురలో ఎమ్మెల్యే జీతం రూ.35 వేలు, పశ్చిమబెంగాల్లో రూ.42 వేలు, కేరళలో రూ.45 వేలు కానీ మన రాష్ట్రంలో రూ.1.85లక్షలు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన ఎమ్మెల్యేలు జీతాలు ఎంతో ఎక్కువ.

చాలీ చాలని జీతాలతో బ్రతకడం కష్టంగా వుందని అంగన్వాడీలు, మిడ్డేమీల్ వర్కర్లు, ఆశాలు, లక్షలాదిమంది కాంట్రాక్టు టీచర్లు/లెక్చరర్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వేడుకుంటున్నా స్పందించని చంద్రబాబు ప్రభుత్వం ఎమ్మెల్యేలకు జీతాలు పెంచడం ఘోరం.

రాష్ట్ర కార్యదర్శి